# పాపం నిచ్చెన

పక్షిని కాదు కాబట్టి
అమాంతం పైకెగరలేను
ఎక్కాల్సిన ఎత్తుకి
ఏటవాలుగా నిచ్చెన వేసుకుంటాను
నా పాద భారాన్ని మోస్తూ
అది నన్ను పైకి చేరుస్తుంటే
నేనేదో సాధిస్తున్న అనుభూతి
అనుకున్న ఎత్తుకి చేరుకున్నాక
అ నిచ్చెనా..
అంచెలంచెలుగా నన్ను పైకి చేర్చిన మెట్లు
ఏవీ గుర్తుండవు
అది మాత్రం పాపం అలాగే
మరొకరు..ఇంకొకరి కోసం
అలా నిరీక్షిస్తూనే వుంటుంది
దానిపట్ల మన నిర్లక్ష్యమూ అంతే !

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**
**ప్లాట్ నం:B-40**
**రోడ్ నం:4**
**జె జె నగర్**
**సైనిక్ పురిపోస్ట్**
**సికింద్రాబాద్**
**500 094**
**సెల్: 9393981918**